క్లుప్తంగా

గీత కార్మికులకు అవగాహన

సిరిసిల్లకల్చరల్: గీత కార్మికుల రక్షణ కోసం రూపొందించిన కాటమయ్య రక్షణ కవచాలపై మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కాటమయ్య రక్షణ కవచాలను ఉపయోగించే విధి విధానాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. మౌంటేన్ క్లైమింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణాధికారి పంచాక్షరి, బీసీడీవో విజయలక్ష్మి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్‌ఐ రవి, రాక్ మౌంటేన్ క్లైమింగ్ శిక్షకుడు రాజు, బుచ్చయ్య, సుగుణాకర్, ఆశిష్‌గౌడ్, కిరణ్‌గౌడ్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



సిరిసిల్ల అర్బన్: ప్రజలు అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలని ఏఎస్‌ఎం శ్రావణి అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధి రగుడులో అవగాహన కల్పించారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగరాజు, దేవయ్య, రహీం పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారిణి ప్రవంతిరెడ్డి అన్నారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ చిరంజీవి, పీహెచ్‌ఎన్ రజనీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని సుద్దాల గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరానికి స్పందన లభించింది. కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

సిరిసిల్ల అర్బన్/తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి రోజున తోబుట్టువులకు రాఖీలు కట్టనివ్వకుండా ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించారని మండిపడ్డారు. మానవతా విలువలు పెంపొందించే పండగలను జరుపుకోనివ్వకుండా పిల్లలు, తల్లిదండ్రుల పట్ల కర్కశంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. లేకుంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమానపల్లి ప్రశాంత్, కాసారపు నితిన్, రుద్రవేణి ధనుష్, వెంకటేశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బోయినపల్లి: మెనూ ప్రకారం విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో శ్రీనివాస దీక్షిత్ పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఆయనవెంట ఎస్‌వో పద్మ, సీఆర్పీ తిరుపతి తదితరులున్నారు.

బహుమతుల ప్రదానం



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ వివేక రచయితల సంఘం ఆధ్వర్యంలో బాల, బాలికలకు మంగళవారం పాటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో రిషిత్ ప్రథమ స్థానంలో, శ్రీహరిక ద్వితీయ, మోహిని తృతీయ స్థానంలో నిలవగా వారికి బహుమతులు ప్రదానం చేశారు. వివేక రచయితల సంఘం అధ్యక్షులు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు చంద్రమౌళి, కవిత, విష్ణుప్రసాద్, చిన్నారులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ బంద్ ప్రశాంతం

ముస్తాబాద్: బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణహోమం, దాడులకు నిరసనగా ముస్తాబాద్‌లో అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ మంగళవారం విజయవంతమైంది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు బంద్‌ను పర్యవేక్షించారు. హోటళ్లు, వస్త్ర, వ్యాపార, వాణిజ్య దుకాణాలు బంద్ పాటించాయి. పాఠశాలలు తెరుచుకోలేదు. పెట్రోల్ బంకులు మూసి ఉన్నాయి. ముస్తాబాద్ రాజీవ్‌చౌక్‌లో అఖిల పక్షం నాయకులు మానవహారం నిర్వహించి సంఘీభావం ప్రకటించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నాయకులు మెరుగు అంజాగౌడ్, గజ్జెల రాజు, వొరగంటి తిరుపతి, ఆరుట్ల రాజిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, పాల్గొన్నారు.



ఇళ్లలోకి వర్షపు నీరు

వేములవాడరూరల్: చిన్నపాటి వర్షానికే ఆ కాలనీవాసులకు కష్టాలు తప్పడం లేదు. వేములవాడ మండలంలోని వట్టెంల మెయిన్ రోడ్డు ప్రాంతంలో డ్రైనేజీ లేకపోవడం, ఉన్న డ్రైనేజీ కూలిపోవడంతో వర్షపునీరంతా ఇళ్లలోకి చేరుతోంది. దీంతో ఈగలు, దోమలతో రోగాల బారిన పడుతున్నామని, దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపైకి రావడంతో నివాసాలు కిందికి ఉండడంతో వర్షపు నీరంతా ఇళ్లలోకి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీ నిర్మించాలని వారు కోరుతున్నారు.



రోడ్డును తవ్వి..వదిలేశారు

ఇల్లంతకుంట: రోడ్డు అవతలివైపు వ్యవసాయ పొలాలకు పైపుల ద్వారా నీరు అందించేందుకు ప్రధాన రోడ్లను రైతులు తవ్వి పూడ్చకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్లకు వెళ్లే ప్రధాన బీటీ రోడ్లు, మట్టిరోడ్లను పలువురు రైతులు తవ్వి పూడ్చడం లేదు. దీంతో దగ్గరకు వచ్చేవరకు పైప్‌లైన్ కందకం కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డుపై తవ్విన కందకాలు పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సిరిసిల్లటౌన్: మురుగునీరు రోడ్డుపై పారుతోంది. సిరిసిల్ల పట్టణం నడి మధ్యన గల సంజీవయ్య నగర్ కమాన్ వద్ద నిత్యం ఈ సమస్య నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే ఈప్రాంతం నుంచి పాదచారులు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికారులకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి. - నవీన్‌కుమార్, వేములవాడ

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : మీర్జా ఫసహత్ అలీబేగ్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల : 96189 63726

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46626

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, లక్ష్యసాధనకు కృషిచేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని స్తంభంపల్లి హైస్కూల్ విద్యార్థులకు దివంగత చెన్నాడి రవీందర్‌రావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు సోమవారం డ్యూయల్ డెస్కులు వితరణగా అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటినుంచే చదువుపై శ్రద్ధచూపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో బీమా జయశీల, సింగిల్‌విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట్రామారావు, సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు పులి లక్ష్మీపతి, బొలుమాల శంకర్, నాయకులు జంగం అంజయ్య, అక్కెనపెల్లి ఉపేందర్, బోయిని ఎల్లేశ్, నాగుల వంశీ, స్తంభ లక్ష్మీ రాజం, శాలివాహన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు.

ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుకు వినతి

స్తంభంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేయాలని, యువకుల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతి, కరుణాకర్, బీరవెల్లి వెంకటేశ్వర్‌రావు తదితరులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందజేశారు.

పరిసరాలను శుభ్రం చేసిన సిబ్బంది



ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

సాక్షి స్పందన

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లిలో విష జ్వరాలతో పలువురు ఆస్పత్రి చికిత్స పొందుతుండగా మంగళవారం 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన మండల అధికారులు, వైద్యసిబ్బంది గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. డ్రైనేజీ, పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లారు. పరిసరాలను జీపీ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఎంపీడీవో శ్రీనివాస్, వైద్యసిబ్బంది, జీపీ సిబ్బంది ఉన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలి



బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అర్హులైన రైతులందరికీ వర్తింపజేసేలా చూడాలని కాంగ్రెస్ నాయకులు బ్యాంక్ మేనేజర్లకు మంగళవారం విజ్ఞప్తి చేశారు. పోతుగల్ ఎస్‌బీఐ శాఖలో ఈ మేరకు రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు అధికారులతో చర్చించారు. గతంలో రెన్యూవల్ కాకుండా తీసుకున్న రుణాలకు సంబంధించిన సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ నిలిపివేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడిచిన నాలుగేళ్లలో రెన్యువల్‌తో సంబంధం లేకుండా రుణాలను మాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజ్జెల రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ కరెడ్ల కొండల్‌రెడ్డి, తిరుపతి, తలారి నర్సింలు, బాల్‌రెడ్డి, రాజేశం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుంత పూడ్చివేత



గుంతను పూడ్చుతున్న జీపీ సిబ్బంది

సాక్షి స్పందన

బోయినపల్లి: మండలకేంద్రం నుంచి వేములవాడ వెళ్లే బీటీ రోడ్డులో పోస్టు ఆఫీస్ పరిసరాల్లోని మూలమలుపు వద్ద గుంతలో నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై 'సాక్షి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి స్పందించి జీపీ సిబ్బంది గుంత ఉన్న ప్రదేశాన్ని మొరంతో పూడ్చారు. నీరు వెళ్లేందుకు కాల్వ తీశారు.



సిరిసిల్ల టౌన్: గాంధీ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వేములవాడలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన జయంతిలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, తదితరులతో కలిసి ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలవేసి నివాళులర్పించారు. - సాక్షి నెట్‌వర్క్

దివ్యాంగ విద్యార్థులపై దృష్టిసారించాలి



అవగాహన కల్పిస్తున్న జయలక్ష్మి

వేములవాడరూరల్: దివ్యాంగ పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిసారించాలని భవిత సెంటర్ నిర్వాహకురాలు జయలక్ష్మి సూచించారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో భవిత సెంటర్‌లో దివ్యాంగ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు అధైర్యపడకుండా ప్రతిరోజు వివిధ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ, వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని ఆమె సూచించారు. సమావేశంలో ఫిజియోథెరపిస్ట్ మయూరి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



సిరిసిల్లఅర్బన్: మధ్యాహ్న భోజన కార్మికులు ఈ నెల 21న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మధ్యాహ్న భోజన కమిటీ కార్యదర్శి గురజాల శ్రీధర్ అన్నారు. మంగళవారం విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నాయకులు అన్నల్‌దాస్ వేణు, పాల్గొన్నారు.

కోనరావుపేట: ఈనెల 21న హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషన్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వినతిపత్రం అందించారు. మధ్యాహ్నం భోజన నిర్వాహకుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ధర్నాలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొనాలన్నారు. ఆయన వెంట కార్మికులు ఉన్నారు.

విద్యార్థుల శాంతి ర్యాలీ

ఎల్లారెడ్డిపేట: కోల్‌కతాలోని వైద్య కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ మండలకేంద్రంలో పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో మంగళవారం శాంతిర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

సంక్షిప్త వార్తలు

● **వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీరే**

ఇల్లంతకుంట: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎంపికైన సభ్యులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ధ్రువపత్రాలు అందజేశారు. డైరెక్టర్లుగా అల్లపు రజనికాంత్, మచ్చ రాజేశం, సుధగోని తిరుపతి, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, దారం నరసింహారెడ్డి, అయ్యన్న గారి సత్యారెడ్డి ,కేతిరెడ్డి వెంకటరెడ్డి, కంకణాల రాంప్రసాద్, కొమ్ముల నరసింగం , తాట్ల వీరేశం, సామ రాజరెడ్డి, భువనగిరి రాజవీరు, ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది . డైరెక్టర్లుగా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు. కాగా చైర్‌పర్సన్‌గా ఐరెడ్డి చైతన్య, వైస్‌చైర్మన్‌గా ఎలగందల ప్రసాదు ఎన్నికయ్యారు.

● **25న టీయూడబ్ల్యూజే సమావేశం**

ఇల్లంతకుంట: ఈనెల 25న వేములవాడలో టీయూడబ్ల్యూజేయూ (ఐజేయు) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలో సంఘం సభ్యులతో సమావేశమై మాట్లాడారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు కే విరహత్ అలీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్ శేఖర్, హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దాసరి దేవేందర్, ఇల్లంతకుంట అధ్యక్షుడు అనిల్ కుమార్, పాత్రికేయులు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● **కళాకారులను ప్రోత్సహించాలి**

బోయినపల్లి: కళాకారులను ప్రభుత్వాలు గుర్తించి ప్రోత్సహించాలని మండల సాంస్కృతిక సంస్థ కళాకారులు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మండల కళాకారుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా ఎల్లె పోశెట్టి ఎంపికకావడంపై హర్షం వ్యక్తం చేశారు.

కరెంటు స్తంభమా.. ఎలక్ట్రిక్ క్రాకరా



కరెంట్ పోల్‌పై మంటలు

సిరిసిల్లటౌన్: కరెంట్ స్తంభాలపై వైర్లు ఆనుకుని నిప్పులు రావడం అప్పుడప్పుడూ చూస్తుంటాం. ఇంకొన్ని సందర్భాల్లో పెద్దెత్తున మంటలు చెలరేగి వైర్లు ఊడటం, సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులు కొట్టేయడం జరుగుతోంది. కానీ జిల్లా కేంద్రంలోని సాయినగర్‌లో కరెంటు పోల్‌పై మంగళవారం రాత్రి మంటలు చెలరేగాయి. పొడవాటి ఎలక్ట్రిక్ క్రాకర్‌లా పెద్దెత్తున మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల ఇళ్లవారు బయటకు పరుగులు తీశారు. సుమారు 10 నిమిషాలు పాటు పోల్‌పై దట్టమైన పొగతో పాటు మంటలు చెలరేగడం స్థానికుల్లో ఆందోళన రేకెత్తించింది. చివరకు ఆప్రాంతంలో సెస్ అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేసి మరమ్మతు చేపట్టారు.

బీసీల హక్కుల కోసం ముందుండాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

వేములవాడ: బీసీ హక్కుల సాధనకోసం ఓబీసీ న్యాయవాదులు ముందుండాలని ఐఎల్‌పీఏ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం దేవరాజు అన్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రస్థాయి ఓబీసీ న్యాయవాదుల సదస్సుకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడ బార్ అసోసియేషన్‌లో బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం, ఏజీపీ అనిల్, జనరల్ సెక్రటరీ రజినికాంత్, సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు సుధాకర్, ఇతర న్యాయవాదులతో కలిసి మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడారు. కుల జనగణన కోసం, చట్టసభల్లో బీసీ వాటాకోసం దేశవ్యాప్త ఉద్యమం అవసరమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, లక్ష్మి, సుమలత, జీ నరహరి, నాయిమా నాసారి, అన్నపూర్ణ, మొగిలి సుజాత, జి రవి, అనిల్, నక్క దివాకర్, పురుషోత్తం, నరేశ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా 'మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	24	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	03	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	19	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	28	448
పార్వతీపురం స్పెషల్	10	672
పార్వతీపురం సాధారణ	11	336

- వేములవాడ

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



తంగళ్లపల్లి: మండెపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై సుధాకర్

తంగళ్లపల్లి: యువత గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని ఉండాలని ఎస్సై సుధాకర్ అన్నారు. మంగళవారం మండెపల్లిలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 'సే నో టూ డ్రగ్స్' కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి సాగుచేసినా, రవాణా చేసినా, విక్రయించినా కటకటాల పాలవుతారన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మాదకద్రవ్యాలపైయ యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గణేశ్ అన్నారు. మండలకేంద్రంలో మాదకద్రవ్యాలు, గంజాయిపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు వినియోగించడం ద్వారా జరిగే నష్టాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన పోస్టర్లను ప్రదర్శించారు. విద్యార్థులు, యువత మత్తుకు దూరండా ఉండాలని కోరారు.

ఎల్లారెడ్డిపేట: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై రమాకాంత్ అన్నారు. మండలకేంద్రంలో గంజాయితో, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువతకు మంగళవారం అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి తాగడం, రవాణా, విక్రయించేవారి గురించి 8712656392 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

బంద్‌కు సహకరించాలి

చందుర్తి: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై వ్యతిరేకంగా ఈనెల 21న చేపట్టిన భారత్ బంద్‌కు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని మాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల కమలాకర్ కోరారు. మండలకేంద్రంలోని బస్టాండ్‌లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, బంద్‌ను విజయవంతం చేయాలని మాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. తహసీల్దార్ శ్రీనివాస్‌కు, ఎస్సై శ్రీకాంత్‌కు వినతిపత్రం అందించారు. ఐక్య వేదిక మండల బాధ్యులు బత్తుల ఉదయ్‌కుమార్, మాల మహానాడు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సిరిగిరి సుధాకర్, సంటి నవీన్, పాల్గొన్నారు.

వీర్నపల్లి: భారత్‌బంద్‌కు అన్నివర్గాలవారు సహకరించాలి మండల మాల మహానాడు సంఘనాయకులు కోరారు. మండలకేంద్రంలో మాల మహానాడు సంఘం సభ్యులు సమావేశమయ్యారు.

ఇల్లంతకుంట: ఎస్సీ ఎస్టీలను వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మండల మాల మహానాడు యువజన సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. చాతర్ల బాబు ,రాజు, అనిల్, మామిడి మహేందర్, పరుశురాం, ఎలుక రాము, మామిడి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలో భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు ఎడ్ల రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. వ్యాపారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, దుకాణాల నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని కోరారు.

గంభీరావుపేట: వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాల మహానాడు ఆఫ్ ఇండియా నాయకులు మండలకేంద్రంలో మంగళవారం నిరసన తెలిపారు. 21న నిర్వహించనున్న భారత్ బంద్‌కు ప్రజలు సహకరించాలని కమిటీ నాయకులు కోరారు. మాలమహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు చంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి, మల్యాల రాజవీర్, రమేశ్, జిల్లా నాయకులు రాజు, పాల్గొన్నారు.